GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : గురువారం- ఫిబ్రవరి 08- 2024 పేజీలు : 3

## సీఎం రేవంత్ రెడ్డితో ఇస్రో చైర్మన్ భేటీ..



**టీ మీడియా, ఫిబ్రవరి 7, హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డితో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ ఎస్.సోమనాథ్ భేటీ అయ్యారు. బుధవారం సచివాలయానికి వచ్చిన సోమనాథ్ సీఎంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాత్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్ఎన్ రెడ్డి, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. అంతకు ముందు సచివాలయానికి వచ్చిన ఇస్రో చైర్మన్ కు సీఎం రేవంత్ రెడ్డి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ భేటీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎస్ శాంతికుమారితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇస్రో అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లో ..
# ఎంపీ వెంకటేష్ చేరిక లొల్లి

- పార్టీకి ఒరేగేదిమిటీ ,పార్టీకి ఒరేగేదిమిటన్న చర్చలు
- పెద్దగానేటికెట్ కోసం పోటీ పడుతున్న వారి సంఖ్య



**టీ మీడియా, ఫిబ్రవరి 7,పెద్దపల్లి బ్యూరో: ఎంపీ వెంకటేష్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై పెద్ద ఎత్తున చర్చలు సాగుతున్నాయి. పార్టీ నాయకులు కూడా ఒకింత షాక్ అవుతున్న పరిస్థితి నెలకొంది. అధినాయకత్వం వ్యవహరించిన తీరుపై లోక్ సభ పరిధిలోని నాయకులు మౌనం వహించినట్టుగా తెలుస్తోంది. అయితే ఆయన చేరిక వల్ల కాంగ్రెస్ పార్టీకి లాభం ఉంటుందా లేదా అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించిన తీరుపై కూడా విస్మయం వ్యక్తమవుతోంది.**

### లాభమేనా..?

వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల పార్టీకి ఒరేగేదిమిటీ అన్న విషయంపై కొంత మంది ముఖ్య నాయకులు అధిష్టానానికి వివరించేందుకు సిద్దమవుతున్నారని సమాచారం. సిట్టింగ్ ఎంపీగా ఉన్నప్పటికీ ఆయన వల్ల లాభం ఏమీ ఉండబోదన్న వాదనలు వినిపించాలని చూస్తున్నారు. ఏడు సెగ్మెంట్లలో ఏ మాత్రం ప్రభావం చూపించే అవకాశం లేదని, ఆయనను చేర్చుకోవడం వల్ల పార్టీకి ఒరిగేదేమీ లేదన్న అభిప్రాయాలే పార్టీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీలో మారుతున్న సమీకరణాలను దృష్టిలో పెట్టుకున్న వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారని, సిట్టింగ్ ఎంపీగా మాత్రం ఆయన ప్రభావితం చూపే అవకాశమే లేదని అంటున్నవారే ఎక్కువ. నియోజకవర్గంలో నామమాత్రంగా క్యాడర్ ఉన్న ఆయనతో పార్టీకి లాభం జరుగుతుందని అంచనా వేయడం కూడా సరికాదని ఓ సెగ్మెంట్?కు చెందిన నాయకుడు అధిష్టానానికి వివరించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.

### మారిన సీన్..

పెద్దపల్లి లోక్ సభ నుండి టికెట్ల కోసం పోటీ వ డుతు న్న వారి సంఖ్య పెద్దగానే ఉంది. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద తనయుడు వంశీ అభ్యర్థిత్వం దాదాపు ఖరారైనట్టేనని అనుకున్న క్రమంలోనే కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆశావాహులు క్యూ కడుతున్నారు. గతంలో ఎంపీగా ప్రాతినిథ్యం వహించిన సిహెచ్ సుగుణ కుమారి, ఇక్కడి నుండి పోటీ చేసి ఓడిపోయిన సీనియర్ నేత గోమాస శ్రీనివాస్, మాజీ మంత్రి చంద్ర శేఖర్?తో పాటు పలువురు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. వీరిలో ఎవరో ఒకరి అభ్యర్థిత్వం ఖరారు అవుతుందని భావిస్తున్న క్రమంలో సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ ను పార్టీలో చేర్చుకోవడంతో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీలో సీన్ ఒక్కసారిగా మారిపోయింది. ఆశావాహులు తమనే అభ్యర్థిగా ప్రకటించాలని అధిష్టానాన్ని కోరుతున్న క్రమంలో.. వెంకటేష్ ఎపిసోడ్ కొత్త చర్చకు దారితీసింది. ఆయనకు అధిష్టానం ఎలాంటి హామీ ఇచ్చి పార్టీలో చేర్చుకుంది..? సిట్టింగ్ అయినందున ఆయనకే టికెట్ ఇస్తారా.. లేక టికెట్ రేసులో ఉన్న తమలో ఎవరో ఒకరికి ఇస్తారా అన్న విషయంపై ఆశావహుల్లో తర్జనభర్జనలు సాగుతున్నాయి. ఏది ఏమైనా పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీలో మాత్రం అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి



### నేడు తెలంగాణ అసెంబీ
## బడ్జెట్ సమావేశాలు

**టీ మీడియా, ఫిబ్రవరి 7, హైదరాబాద్ :** ఇప్పటికే గవర్నర్ ప్రసంగానికి తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీ సమావేశాలలో..తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలుగురువారంనుంచిప్రారంభమవుతున్నాయి.ఉదయం11.30గంటలకుసమావేశాలుప్రారంభంకానున్నాయి. మొదటిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగించనున్నారుఇప్పటికే గవర్నర్ ప్రసంగానికి తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అసెంబ్లీ సమావేశాలలో ఇరిగేషన్ శాఖ పై వైట్ పేపర్ విడుదల చేయనుంది ప్రభుత్వం. కాళేశ్వరంపై వేసిన విజిలెన్స్ ఎంక్వైరీ రిపోర్ట్‌ను సభలో ప్రవేశపెడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.మరోవైపు, నీటి ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించే అంశంపై ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. నీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో ఇరు పక్షాలు మాటల యుద్ధానికి దిగే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపైమంత్రిశ్రీధర్బాబు ఇవాళ సమీక్షనిర్వహించారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిన విషయంలో కొట్లాడదామని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటికే తమ పార్టీ నేలకు చెప్పారు.

కేంద్రం ఒత్తిడి తెచ్చినప్పటి తాము పదేళ్లలో ఏనాడూ తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదని కేసీఆర్ అంటున్నారు.

## మెట్రోలో ప్రయాణించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**టీ మీడియా, ఫిబ్రవరి 7, ఢిల్లీ, ఫిబ్రవరి 7:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం (ఫిబ్రవరి 7) ఢిల్లీ మెట్రోలో ప్రయాణించారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ వీడియో క్లిప్‌లో రాష్ట్రపతి ముర్ము మెట్రోలో ప్రయాణిస్తూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పసుపు రంగు చీర, మస్టర్డ్ కలర్ స్వెటర్ ధరించి కనిపించారు. రాష్ట్రపతి ముర్ము మెట్రో రైల్లోని సీటుపై కూర్చుని అధికారులతో నవ్వుతూ మాట్లాడటం కనిపిస్తుంది. ముర్ము ముందు సీట్లో మరో వ్యక్తి కూర్చుని ఆమె ఫోటో తీయడం కూడా వీడియోలో కనిపిస్తుంది. ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము తన సెక్యూరిటీ గార్డులతో కలిసి ఈ వీడియోలో కనిపించారు. ముర్ము చుట్టూ పెద్ద సంఖ్యలో భద్రతా అధికారులు, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు నిలబడి ఉన్నారు. మెట్రో నిర్వహణ, కార్యకలాపాల గురించి డీఎంఆర్‌సీ ఉన్నతాధికారులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వివరిస్తున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. అలాగే ఆమె మెట్రో అధికారులను కూడా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీ ప్రజల రోజువారీ అనుభవాలను తెలుసుకునేందుకు రాష్ట్రపతి ముర్ము ఈ మేరకు మెట్రోలో ప్రయాణించారు.

## దోర్నకల్ - మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పున:పరిశీలన చేయండి

- కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎంపీ నామ నాగేశ్వరరావు

**టి మీడియా, ఫిబ్రవరి 7, ఢిల్లీ :** ప్రజలకు, రైతులకు ఎంతో ఇబ్బంది కరంగా, నష్టదాయ కంగా పరిణమించిన ప్రతి పాదిత డోర్నకల్- మిర్యాల గూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పున:పరిశీలన చేయాల్సిందేన ని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వర రావు లోక్ సభ సాక్షిగా అనేక రూపాల్లో కేంద్ర ప్రభుత్వం పై పెద్ద ఎత్తున వత్తిడి తీసుకొస్తు న్నారు. ఈ నేపధ్యంలో ఈ విషయమై బుధవారం కూడా లోక్ సభలో బలంగా ప్రస్తా వించి, కేంద్రంపై మరింత వత్తిడి పెంచారు. దక్షి ణ మధ్య రైల్వేలో కొత్తగా ప్రతిపాదించ బడిన డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ పురోగతి ఎంత వరకు వచ్చిందని, ఈ విష యమై తాను ప్రతిపాదించి న అంశాలను పరిగణలోకి తీసుకున్నారా అని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను ప్రశ్నించారు.సారవంతమైన వ్యవసాయ భూములను కాపాడుకునేందుకు అనేక గ్రామాల రైతులు అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తున్నా రని మరోసారి గుర్తు చేశారు. అలైన్‌మెంట్‌ను మార్చడానికి తీసుకున్న చర్యలేమిటని కేంద్రాన్ని అడిగారు.ప్రతిపాదిత మార్గంలో ఎంతో విలువైన భూములు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పేదల ఇండ్లు ఉన్నాయి కనుక అలైన్మెంట్ మార్చాలని ఎంపీ రైల్వే మంత్రిని కోరారు.ఈ విషయమై ప్రస్తుత లైన్‌ను ఉద్దేశించిన ప్రయోజనం కోసం ఉపయోగిం చుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? అని నిలదీశారు. ప్రజల అభిమతమే తన అభిమత మని, వారికి నష్టం కలిగే దేనిని సహించనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలైన్మెంట్ మార్చాల్సిందేనని నామ కేంద్రానికి తేల్చి చెప్పి, పట్టుబ డుతున్నారు. ఇప్పటికే జాతీయ రహదారులు, నాగార్జున సాగర్, ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు కూడా ఉన్న కాస్త భూములను కోల్పోవడానికి సిద్దంగా లేరని నామ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు.

### ఏదైనా డీపీఆర్ తర్వాతేనంటా

ఈ విషయమై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వివరణ ఇస్తూ డోర్నకల్- మిర్యాలగూడ (97 కి.మీ) మధ్య కొత్త రైలు మార్గం కోసం సర్వే మంజూరు చేయబడిందని, వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) తయారీ కోసం సర్వే పనులు చేపట్టబడ్డాయని తెలిపారు. రైల్వే ప్రాజెక్టుల అమరిక, కార్యాచరణ వాణిజ్య అవసరాలు, సాంకేతిక-ఆర్థిక సాధ్యత, సామాజిక-ఆర్థిక తదితర అంశాలు పరిగణలోకి తీసుకుని, వాటి ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి చెప్పారు. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సిద్ధమైన తర్వాత తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.



## భారత భూభాగాన్ని శత్రువులకు అప్పగించింది కాంగ్రెస్ పార్టీయే

- కాంగ్రెస్‌కు 40 సీట్లు దాటవని దీదీ చెప్పింది
- ప్రధాని మోదీ



**టీ మీడియా, ఫిబ్రవరి 7, న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం రాజ్యసభలో మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ప్రసంగిస్తూ.. మన దేశ భూభాగాన్ని భారీ మొత్తంలో కాంగ్రెస్ పార్టీ శత్రు దేశాలకు అప్పగించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. దేశ సైనిక దళాలను కాంగ్రెస్ పార్టీ ఆధునీకరించలేదన్నారు. అలాంటి పార్టీ జాతీయ భద్రత, అంతర్గత భద్రత గురించి మాట్లాడుతుందా అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం పరిశ్రమలు అవసరమా లేక వ్యవసాయం అవసరమా అన్న విషయంలో కాంగ్రెస్ పార్టీ అయోమయంలో పడిందన్నారు. జాతీయవాదం కావాలా లేక ప్రైవేటీకరణ కావాలన్న అంశాన్ని కూడా ఆ పార్టీ తెల్చుకోలేకపోయిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ పార్టీ పదేళ్లలో 12వ స్థానం నుంచి 11వ స్థానానికి తీసుకువచ్చిందని, కానీ తమ పార్టీ పదేళ్లలో అయిదవ స్థానానికి తీసుకువచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పశ్చిమ బెంగాల్ నుంచి ఛాలెంజ్ వచ్చిందన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 40 సీట్లు కూడా దాటవని తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ పేర్కొన్నారని, మీ పార్టీ ఆ 40 సీట్లను కాపాడుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే నేత చాలా సుదీర్ఘంగా మాట్లాడారని, అంత సమయం ఆయన ఎలా మాట్లాడారని ఆలోచించానన్నారు. ఇద్దరు కమాండర్లు లేరని, దాన్ని ఆయన అడ్వాంటేజ్ తీసుకున్నట్లు గుర్తించానన్నారు. అయిసా మౌకా ఫిర్ కహా మిలేగా అన్న పాట రీతిలో ఖర్గే మాట్లాడారని విమర్శిచారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. పత్రికా స్వేచ్ఛను కాంగ్రెస్ మంటగిలిపిందన్నారు. ఉత్తరం, దక్షిణం పేరుతో ప్రజల్ని విడదీస్తోందన్నారు. విపక్షాల దుస్థతికి కాంగ్రెస్ కారణం అయ్యిందన్నారు. ఫెడరలిజం గురించి కాంగ్రెస్ పార్టీ ప్రవచనాలు చెబుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ స్థాయిలో భారత భూభాగాన్ని శత్రు దేశాలకు కాంగ్రెస్ పార్టీ అప్పగించిందని విమర్శించారు. కాంగ్రెస్‌వి అన్నీ బ్రిటీష్ భావాలే అన్నారు. ఆలోచనల్లో కాంగ్రెస్ పార్టీ ఔట్‌డేట్ అయ్యిందన్నారు. కాంగ్రెస్‌వి అన్నీ పనికిమాలిన ఆలోచనలన్నారు. మన దేశ భూభాగాన్ని భారీ మొత్తంలో కాంగ్రెస్ పార్టీ శత్రు దేశాలకు అప్పగించిందని ప్రధాని మోదీ ఆరోపించారు.

దేశ సైనిక దళాలను కాంగ్రెస్ పార్టీ ఆధునీకరించలేదన్నారు. అలాంటి పార్టీ జాతీయ భద్రత, అంతర్గత భద్రత గురించి మాట్లాడుతుందా అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం పరిశ్రమలు అవసరమా లేక వ్యవసాయం అవసరమా అన్న విషయంలో కాంగ్రెస్ పార్టీ

అయోమయంలో పడిందన్నారు. జాతీయవాదం కావాలా లేక ప్రైవేటీకరణ కావాలన్న అంశాన్ని కూడా ఆ పార్టీ తెల్చుకోలేక పోయిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను కాంగ్రెస్ పార్టీ పదేళ్లలో 12వ స్థానం నుంచి 11వ స్థానానికి తీసుకువచ్చిందని, కానీ తమ పార్టీ పదేళ్లలో అయిదవ స్థానానికి తీసుకు వచ్చిందన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభకు
# లైన్ క్లియర్

**అనుమతి నిచ్చిన ఎస్పీ**

**టి మీడియా, ఫిబ్రవరి 7,నల్లగొండ:** ఈనెల 13వ తేదీన నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభకు జిల్లా ఎస్పీ చందనా దీప్తి అనుమతినిచ్చారు. కాగా, కృష్ణా ప్రాజెక్ట్‌లను కేఆర్ఎంబీకి అప్పగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.అందులో భాగాంగా సభకు అనుమతి కోరుతూ బుధవారం జిల్లా ఎస్పీ చందన దీప్తిని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, నల్లగొండ మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి, సభ సమన్వయకర్త రవీంద్ర సింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్, మందడి సైదిరెడ్డి రెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు, మెరుగు గోపి, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు ఎస్పీని కలిశారు.



### పార్లమెంటు అభ్యర్థిగా
## కొప్పుల ఈశ్వర్..?

- అధినేత నుండి లైన్ క్లియర్
- ఆరు సార్లు గా ఏం ఎల్ ఏ గా అనుభవం



**టి మీడియా, ఫిబ్రవరి 7,పెద్దపల్లి :** పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేయను న్నారు. గత కొన్ని రోజులుగా పార్లమెంటు బరిలో కారు పార్టీ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ లలో ఒకరు పోటీ చేస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది.మంగళవారం ప్రస్తుత %శీ%ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను బరిలో దించాలని నిర్ణయించారు.

పెద్దపల్లి ఎంపీ స్థానానికి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని అధినేత కేసీఆర్ కొప్పుల ఈశ్వర్ కు సమాచారం అందించారు. సీపీఐ ఎంఎల్ నుండి టీడీపీలో చేరిన అనంతరం కొప్పుల ఈశ్వర్ మొదటి సారిగా 1994లో మేడారం అసెంబ్లీ స్థానానికి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు.2001లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రారంభించిన ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన కొప్పుల ఈశ్వర్ 2004లో మేడారం అసెంబ్లీ స్థానం నుండి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.2008 మేడారం, 2009, 2010లో ధర్మపురి నుండి వరుసగా విజయం సాధించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన అనంతరం 2014లో విజయం సాధించి ప్రభుత్వ చీఫ్ విప్ గా చేశారు.

2018లో ఆరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం కేసీఆర్ మంత్రివర్గంలో ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేశారు. విశేష రాజకీయ అనుభవంతో పాటు సింగరేణి కార్మికుల్లో మంచిపట్టున్న కొప్పుల ఈశ్వర్ ను బరిలోకి దించితే పెద్దపల్లి పార్లమెంట్ లో గులాబీ జెండా ఎగరవే యవచ్చని అధినేత కేసీఆర్ భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఈశ్వర్ అభ్యర్థిత్వానికి లైన్ క్లియర్ చేసినట్లు తెలిసింది. అధినేత నుండి గ్రీన్ సిగ్నల్ రావడంతో కొప్పుల ఈశ్వర్ నూతన ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు..

## ఏపీలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల



**టీ మీడియా, ఫిబ్రవరి 7, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ను విడుదల చేసింది . ఈ మేరకు సచివాలయంలో 6,100 ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. 2,280 ఎస్‌జీటీ పోస్టులు , 2,299 స్కూలు అసిస్టెంట్ పోస్టులు , 1,264 టీజీటీ పోస్టులు, 215 పీజీటీ పోస్టులు, 242 ప్రిన్సిపల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన వెల్లడించారు. ఈ నెల 12 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. మార్చి 15 నుంచి 30వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించి, ఏప్రిల్ 7న ఫలితాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు. కాగా 23 వేల పోస్టులను భర్తీ చేస్తామని చెప్పి 6,100 పోస్టులను మాత్రమే విడుదల చేయడాన్ని నిరుద్యోగ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పోలింగ్‌కు ముందు రోజు పాకిస్థాన్‌లో పేలుళ్లు

**- 22 మంది మృతి**



**టీ మీడియా, ఫిబ్రవరి 7, ఇస్లామాబాద్:** రాజకీయ, ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్‌లో గురువారం ఎన్నికలు జరుగనున్నాయి. అయితే పోలింగ్‌కు ముందు రోజు పేలుడు సంఘటనలు జరిగాయి. పాకిస్థాన్ అభ్యర్థుల ఎన్నికల కార్యాలయాల సమీపంలో జరిగిన పేలుళ్లలో 22 మంది మరణించారు. నైరుతి ప్రావిన్స్ బలూచిస్థాన్‌లో బుధవారం ఈ సంఘటన జరిగింది. పిషిన్ జిల్లాలో స్వతంత్ర అభ్యర్థి కార్యాలయం వద్ద మొదటి పేలుడు జరిగింది. ఈ సంఘటనలో 12 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాగా, ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఖిల్లా సైఫుల్లా పట్టణంలో రెండవ దాడి జరిగింది. జమియాత్ ఉలేమా ఇస్లాం (జేయూఐ) కార్యాలయం సమీపంలో పేలుళ్లు సంభవించాయి. ఈ దాడుల వెనుక ఎవరున్నారన్నది స్పష్టం కాలేదు. అయితే ఉగ్రవాదులు, బలూచిస్థాన్ వేర్పాటువాదులు ఈ పేలుళ్లకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్ నేపథ్యంలో రాజకీయ, ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్‌లో గురువారం జాతీయ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ పేలుళ్ల నేపథ్యంలో భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు.

## హేమంత్ సోరెన్ కస్టడీ పొడిగింపు



**టీ మీడియా, ఫిబ్రవరి 7, రాంచీ :** జార్?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కస్టడీని ప్రత్యేక పిఎంఎల్ఏ కోర్టు ఐదురోజులు పొడిగించింది. ఈనెల 2వ తేదీన పిఎంఎల్ఏ కోర్టు విధించిన ఐదు రోజుల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కస్టడీ బుధవారంతో ముగిసింది. దీంతో మరో ఐదురోజుల పాటు కస్టడీని కోర్టు పొడిగించినట్లు బుధవారం న్యాయవాదులు తెలిపారు. భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోరెన్‌ను ఇడి ఏడుగంటల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం గత బుధవారం రాత్రి అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అరెస్టుకు ముందు ఆయన సిఎం పదవికి రాజీనామా చేశారు. గురువారం ఉదయం సోరెన్‌ను భారీ భద్రతాదళాల మధ్య రాంచీలోని సివిల్ కోర్టులో హాజరుపరిచింది.

## చంద్రబాబు డర్టీ పొలిటీషియన్ : మంత్రి ఆర్కే రోజా

**టీ మీడియా, ఫిబ్రవరి 7, విజయవాడ :** చంద్రబాబు ఈ దేశంలోనే డర్టీ పొలిటీషియన్ అని ఏపీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. ఆమె విజయవాడలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ తల్లి, భార్యని తిట్టిన వ్యక్తి చంద్రబాబు. మోదీని తిట్టి, నల్ల జెండాలు ఎగురవేశాడు. మళ్ళీ ఇప్పుడు మోదీ కాళ్ళు పట్టుకోవడానికి సిద్ధపడ్డాడు. మోదీని దేశంలో లేకుండా చేస్తానని చంద్రబాబు గతంలో అన్నాడు. అమిత్ షాపై తిరుమలలో చంద్రబాబు రాళ్లు వేయించాడు. ఇప్పుడు అమిత్ షా కాళ్ళు పట్టుకుంటున్నారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు కాళ్ళు పట్టుకోవడానికి తన కొడుకు లోకేష్‌ను పంపాడు. ఇప్పుడు చంద్రబాబుతో కలిస్తే బీజేపీకే నష్టం' అని రోజా దుయ్యబట్టారు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసినా వైఎస్ జగన్.. మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని మంత్రి రోజా ధీమా వ్యక్తం చేశారు.



## జగిత్యాల జిల్లా డిసిఆర్బి ఇన్స్పెక్టర్ గా శ్రీనివాస్



**టీ మీడియా, ఫిబ్రవరి 7, జగిత్యాల:** జగిత్యాల జిల్లా డిసిఆర్బి ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు బుధవారం స్వీకరించిన బి.శ్రీనివాస్ అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కేను అందజేయడం జరిగింది.

## సీనియర్ పాత్రికేయుడని సన్మానించిన భవన కార్మిక సంఘం నాయకులు



**టీ మీడియా, ఫిబ్రవరి 7, పెద్దపల్లి:** ఉత్తమ విలేకరి అవార్డు అందుకున్న సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ ను భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి బుధవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి పూలమాల, శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. గత 30 సంవత్సరాల పత్రిక రంగ ప్రయాణంలో విశిష్ట సేవలందించి నిజాన్ని నిర్భయంగా తన కలం తో గళం వినిపించిన సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్ అని ,రాష్ట్ర స్థాయి ఉత్తమ విలేకరి అవార్డు అందుకోవడం గర్వ కారణమని, ఇంకా ఇలాంటి అవార్డులు ఎన్నో వరించాలని స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా కోశాధికారి ఎస్కే షరీఫ్, బైరి శంకర్, వెంగళ రాములు పాల్గొన్నారు.

## సుల్తాన్ పూర్ గ్రామంలోప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



**టీ మీడియా, ఫిబ్రవరి 7, ఎలిగేడు :** ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామం లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం లో భాగంగా జరిగిన గ్రామ సభలో ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు మరియు జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి పాల్గొని గ్రామంలో తిరిగి పలు సూచనలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి గ్రామంలో తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ లు ఎంపీడీవో, ఎమ్మార్వో, ఆయా గ్రామాల ఎంపిటిసి,లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

**-మంత్రి పొన్నం ప్రభాకర్**



**టి మీడియా, ఫిబ్రవరి 7,హైదరాబాద్:** రానున్న వేసవి అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ నేప థ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ రొనాల్డ్ రోస్, కలెక్టర్ అనుదీప్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, జోనల్ కమిషనర్లు, అధి కారులతో కలిసి హైదరా బాద్ నగర అభివృద్ధి, సమస్యలపై ఆయన తొలిసారిగా ఈరోజు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవా లని జలమండలి అధికారు లను ఆదేశించారు. వేసవిలో తాగునీరు సక్రమంగా సరఫరా కాని ప్రాంతాలను ముందుగానే గుర్తించి సరఫరా చేయాలని సూచించారు. అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి సమస్యలను పరిష్క రించాలని ఆదేశించారు.

# నదీ జలాలపై శాస్త్రీయ పరిష్కారం అవసరం

- కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింత సరికాదు..
- ప్రభుత్వం కూలుతుందనే శాపనార్థాలు తగవు
- ఎంత సీరియస్ కండీషన్‌కు వెళ్లానో అంత త్వరగా రికవరీ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని




**టీ మీడియా, ఫిబ్రవరి 7,ఖమ్మం:** నదీ జలాల సమస్యపై శాస్త్రీయ పరిష్కారం అవసరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆంధ్రా, తెలంగాణ మధ్య కృష్ణా నదీ జలాల సమస్య ద్వారా కేంద్రం లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. కృష్ణా రిజర్వాయర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి కృష్ణా నదిపై ప్రాజెక్టులను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని పేర్కొన్నారు. ఆర్నెళ్లలో ప్రభుత్వం కూలుతుందని బీఆర్ఎస్ చేస్తున్న వ్యాఖ్యలను తమ్మినేని ఖండిరచారు. అస్వస్థత నుంచి బయటపడిన తర్వాత తొలిసారి బుధవారం ఖమ్మం వచ్చిన వీరభద్రానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవనం వద్ద ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినా ప్రజలు విడిపోకూడదని సీపీఐ(ఎం) సిద్ధాంతం అన్నారు. కేంద్రం లిటికేషన్స్ సృష్టించి లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు కేంద్రం అనేక హామీలు ఇచ్చిందన్నారు. కానీ ఆ హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చకపోగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని తరలించే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల మధ్య తగవులు పెడుతోందని ఆరోపించారు. దేశం మొత్తానికి ఒకే ఎన్నిక ఉండాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కేంద్రం కమిటీ ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో భాగమే తప్ప మరొకటి కాదన్నారు.

### ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి

కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేసే ధోరణి అవలంబిస్తోందన్నారు. కేరళలో కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా గురువారం జరిగే ఆందోళనకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ మద్దతు ఇచ్చిందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక , మతతత్వ, అప్రజాస్వామిక విధానాలను నిరసిస్తూ ఈనెల 16వ తేదీన నిర్వహించే గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరలు, కార్మికవర్గం అసంతృప్తి, మైనార్టీలను లేకుండా చేసే ధోరణిపై బీజేపీ దృష్టి సారించిందన్నారు. రామాలయం నిర్మాణంతో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. ఇప్పటికే 9 సార్లు కూటమిలు మార్చిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వైఖరీని దేశ ప్రజలు అసహించుకుంటున్నారని తెలిపారు. జాతీయంగా ఇండియా కూటమి మధ్య వైరుధ్యాలు తగ్గించి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని తిప్పికొడతామని ధీమా వ్యక్తం చేశారు.

### అహంకార ధోరణితోనే బీఆర్ఎస్ ఓటమి...

బీఆర్ఎస్ అప్రజాస్వామిక, అహంకార ధోరణిని సీపీఐ(ఎం) నిరసించిందన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల్లో రెండిరటిని అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ పార్టీ స్వాగతించిందన్నారు. అప్రజాస్వామిక విధానాలకు ప్రజలు ఎలా గుణపాఠం చెబుతారో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. కేసీఆర్ ఓటమి తప్ప కాంగ్రెస్ విజయం కాదన్నారు. ఆరు నెలల్లో ప్రభుత్వం కూలుతుందనే బీఆర్ఎస్ శాపనార్థాలు సరికాదని తమ్మినేని అన్నారు. ధరణి భూ సమస్యలు, రైతులు, వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తమ్మినేని కోరారు.

### పాలేరు పాతకాలువకు నీరివ్వాల్సిందే...

పాలేరు పాతకాలువ ఆయకట్టు పరిధిలో 14,500 ఎకరాలుండగా దానిలో 7వేల ఎకరాల్లో యాసంగి వరి, చెరకు తదితర పంటలు సాగయ్యాయని వీటికి నీరు ఇచ్చేలా ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సాగు, తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాను ఆరోగ్యం ఎంత సీరియస్ కండీషన్‌కు వెళ్లిందో అంత త్వరగా కోలుకున్నానని, ప్రస్తుతం తన ఆరోగ్యం గురించి ఎలాంటి ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. అంతకుముందు తమ్మినేనికి సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జాతీయ నాయకులు ఎం.సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బండి రమేష్, బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలి

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మెరాజ్ మహమూద్**



**టీ మీడియా, ఫిబ్రవరి 7, పెద్దపల్లి:** పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలనీ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మెరాజ్ మహమూద్ ఉపాధ్యాయులను కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సందర్శించారు. మెరాజ్ మహమూద్ మాట్లాడుతూ.. ప్రతి బుధవారం జిల్లా అధికారులు పాఠశాలలను సందర్శించి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత, మధ్యాహ్న భోజన వసతులు, విద్యా బోధన, విద్యార్థుల హాజరు పరిశీలించి జిల్లా కలెక్టర్ కు రిపోర్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థుల చదువు, హాజరు పట్ల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి ని అడిగి తెలుసుకొన్నారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వంటగది, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించారు. స్కూల్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు రుచికరమైన, వేడిగా ఆహారం అందించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్, సంబంధిత ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి , సంబంధిత ఉపాధ్యాయులు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయసిబ్బంది సయ్యద్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.


## త్యాగానికి ప్రతి రూపమే మాత రమాబాయి అంబేద్కర్

**- బీఎస్పీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష**



**టీ మీడియా, ఫిబ్రవరి 7, పెద్దపల్లి :** త్యాగానికి ప్రతి రూపమే రమాబాయి అంబేద్కర్ అని పెద్దపల్లి బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి 126 వ జయంతి వేడుకలను బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పెద్దపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మాత రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ అంబేద్కర్ తో బాల్యంలోనే వివాహం జరిగిందని ఎన్నో కష్టాలు ఎదురైనప్పటికీ విధేయత గల జీవిత భాగస్వామిగా ఆదర్శప్రాయంగా నిలిచిందని తన భర్త అంబేద్కర్ ఎదుగుదలనే కోరుకుంది. అని అంబేద్కర్ సామాజిక న్యాయం సమానత్వం కోసం పోరాడుతున్నప్పుడు ఆయనకు అండగా నిలిచిన ఆదర్శ మహిళ మాత రామాబాయి అని, ఆదర్శ మహిళ త్యాగానికి ప్రతిరూపం అమ్మతనానికి నిలువెత్తు నిదర్శనం రమాబాయి అంబేద్కర్ అని ఆమె ఓర్పు విధేయత వినమ్రతతో ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను తీర్చిదిద్ది ఈ దేశానికే దీపమయ్యారని అన్నారు. భర్త ఉన్నత చదువుల కోసం దూరంగా ఉన్నా ఆమె చేసిన ఒంటరి పోరాటం ప్రతి మహిళకు ఒక చక్కని పాటమని అంబేద్కర్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్ళినప్పుడు రామాబాయి ఇంటిని నడిపేదని అన్నారు. ఆర్థికంగా చితికిపోయిన స్థితిలో ఉండి కూడా తన భర్తకు డబ్బులు పంపడానికి పేడ ఎత్తి పిడకలు అమ్మిన ధైర్యశాలి అదేవిధంగా మన పిల్లల జీవితం లో వెలుగు నింపడానికి తన పిల్లలు చనిపోయిన అంబేత్కర్ ని చదివించిన మాతా రమాబాయి, మన బిడ్డల భవిష్యత్తు కోసం తాను నవమాసాలు మోసిన కన్నబిడ్డలను త్యాగం చేసిన గొప్ప మాతృమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఈరికిల్ల రాజనర్సయ్య, జిల్లా మహిళా కన్వీనర్ పుల్లురి స్వప్న గౌడ్, కార్యదర్శి సిరవేన స్వప్న ముదిరాజ్, నియోజిక వర్గ అధ్యక్షుడు బొంకురి దుర్గన్న లతోపాటు పెద్దపెల్లి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఆధ్వర్యంలో బిరుదు రాజమల్లు చిత్రపటానికి నివాళులు



**టీ మీడియా, ఫిబ్రవరి 7, సుల్తానాబాద్ :** అందరికీ పెద్దదిక్కుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఆకస్మిక మరణం తీరని లోటని మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్ అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో బిరుదు రాజమల్లు చిత్రపటానికి నివాళులు అర్పించి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఐల రమేష్ ఉద్వేగానికి లోనై బిరుదు రాజమల్లు మరణం పట్ల కన్నీరు దాల్చారు. తనకు రాజకీయ భిక్ష పెట్టింది బిరుదు రాజమల్లు అని బడుగు బలహీన వర్గాల నాయకునిగా అందరికీ అండగా ఉంటూ ఎంతోమందిని రాజకీయ నాయకులుగా తయారుచేసి తనదైన ముద్ర వేసుకున్నారని అన్న మృతి పెద్దపల్లి జిల్లాతో పాటు రాష్ట్రానికి తీరని లోటని అలాంటి మహా గొప్ప నాయకుడు మరణించడం చాలా బాధాకరమని స్పష్టం చేశారు. అంచలంచలుగా ఎదిగిన బిరుదు రాజమల్లు కారోబార్ నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగి ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాసించాడని పేర్కొన్నారు బిరుదు రాజమల్లు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. రాజమల్లు మనలో లేకపోవడం దిగ్భ్రాంతి కలిగించిందని అందరికీ పెద్దన్నగా ఉండే బిరుదు రాజమల్లు అనారోగ్యంతో మృతి చెందడం సుల్తానాబాద్ పట్టణం విషాదంలో మునిగిపోయిందని అన్నారు. రాజకీయ రంగంలో అన్ని వర్గాలకు అండగా ఉంటూ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న నాయకుడని నేడు ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతున్నారంటే బిరుదు రాజమల్లు భిక్షేనని అట్టడుగు బీసీ సామాజిక వర్గానికి చెందిన బిరుదు రాజమల్లు సౌమ్యునిగా పేరుపొంది క్రియాశీల రాజకీయాలలో చెరుగని ముద్ర వేసుకున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, రాజేంద్రప్రసాద్, మల్లేశం,కొలిపాక రవీందర్, శ్రీనివాస్, తిరుపతి, ఎనగందుల ఎల్లయ్య, సామల రాజేంద్రప్రసాద్ న్యాతరి శ్రీనివాస్, బూడిద స్వామి, అనిల్,రాజు, వెంకన్న మహేందర్, ప్రవీణ్, పూర్ణచందర్ రమేష్ శ్రీనివాస్ జాన్వి శ్రీనివాస్, వెంకటేష్, ప్రభాకర్ వేణు ఎలిగేటి రమేష్, బాలసాని శ్రీనివాస్, సతీష్, పిట్టల సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి



**టీ మీడియా, ఫిబ్రవరి 7, గోదావరిఖని:** కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ బొగ్గు రంగ సంస్థలను నిర్వీర్యం, నాశనం చేస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వంపై సమ్మెతో కార్మికులు తిరగబడాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా పరిధి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహజ సంపద అయిన బొగ్గు బ్లాకులను కార్పోరేట్ గుర్తుపెట్టుదారులకు అమ్మాలని చూస్తుందని, అందులో భాగంగానే సింగరేణిలో 4 బొగ్గు బ్లాకులను వేలం ద్వారా పెట్టుబడుదారులకు అమ్మడం కోసం ప్రయత్నాలు చేస్తుందని తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారంగా విలసి వెళుతున్న సింగరేణి బొగ్గు బ్లాకులను కాపాడేందుకు 20, 24 ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం చేసి సింగరేణిని కార్మికులు కాపాడుకోవాలని, పిలుపునిచ్చారు. భారతదేశంలోని 160 బ్లాకులను అనిల్ అంబానీ లాంటి గుత్తాపెట్టుబడుదారులకు అమ్ముతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను కాపాడుకోకపోతే భవిష్యత్తులో పేదరికాన్ని నిర్మించలేమని దేశాన్ని కాపాడుకోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ,సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి ముత్యంరావు, నాయకులు ఉల్లి మొగిలి, ప్రవీణ్ కుమార్, ఎస్ వెంకన్న, రాజేశం, మామిడాల శ్రీహరి, ఏ సంపత్, బి వినయ్, తదితరులతో పాటు 50 మంది బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**టీ మీడియా, ఫిబ్రవరి 7, పెద్దపల్లి :** ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి కాన్పు సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యాధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లిలోని మాతా శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మంచి వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొదటి కాన్పు సాదరణ ప్రసవం అయ్యేలా అవసరమైన వ్యాయామాలు గర్భిణీ స్త్రీలతో చేయించాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను వారికి విస్తృతంగా వివరించి, సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేలా చూడాలన్నారు. ఆసుపత్రి తనిఖీ చేస్తున్న సమయంలో పెద్దపల్లి మండలం చిన్న బొంకూరుకు చెందిన బాలసాని లావణ్య, సంపత్ దంపతులకు రెండవ కాన్పులో కవలలు ఆడపిల్లలు జన్మించారని తెలిసి, వారిని కలిసి నేటి సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఈ కవల పిల్లలు భవిష్యత్తులో పెద్ద ఎత్తున రాణించి ఎదుగుతారని కలెక్టర్ దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు



**టీ మీడియా, ఫిబ్రవరి 7, గోదావరిఖని:** గోదావరిఖని లోని గోదావరి నది ఒడ్డున సమ్మక్క సారలమ్మ జాతర కు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు సందర్శించారు. ఆయనతో పాటు మునిసిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారావు శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, కళ్యాణి సింహాచలం, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు బోడకుంట రజిత, దాసరి విజయ్, దేవేందర్, ఆడపు రవి, గుమ్మడి రవి, జ్యోతి, మద్దెల శ్రీనివాస్, శోభ, అనిత చౌదరి, మల్లయ్య గౌడ్, శనిగరపు అనిల్, కిరణ్, బండారి రవి బాబు, సురేష్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఎస్సి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి

**- ఒక్కోరోజు నిరాహార దీక్షలో ముఖ్యతిథిలుగా పాల్గొన్న**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**



**టీ మీడియా, ఫిబ్రవరి 7, పెద్దపల్లి :** దళితుల ఎదుర్కొంటున్న సమస్యల పై పెద్దపల్లి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పీ ఎస్) అధ్వర్యంలో జిల్లా కలక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించిన కార్యక్రమంలో మద్దెల దినేష్ అధ్యక్షతన జరిగిన దీక్షలో కూర్చున్న నాయకులకు పూలమాల వేసి ప్రారంభించిన సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హాజరై మాట్లాడుతూ అన్ని రంగాల్లో దళితులు వెనకపడ్డరని ప్రతిదాంట్లో దళితుల పై వివక్ష కొనసాగుతుందని ప్రతి పథకంలో అర్హులైన దళితులకు న్యాయం జరగడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరవాత దాదాపు 2018 నుండి నేటి వరకు ఎస్సి కార్పొరేషన్ నిధులు విడుదల కాలేదని కావున కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ఎస్సి కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని, అలాగే దళితబంధు పథకం కూడా కొనసాగించాలని ఎస్సి సబ్ ప్లాన్ నిధులు వీడుదల చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జర్గిందని అలా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అయిన పెండింగ్ లో ఉన్న నిధులు విడుదల చేయాలన్నారు. అదే విధంగా కులాంతర వివాహాలు చేసుకున్న ఎస్సిలకు 10 లక్షలు రూపాయలు ప్రోత్సహం అందించాలని, దళితుల పై దాడులు అరికట్టే విధంగా నూతన చట్టాలు తీసుకరావలని అన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పై నిరంతరం డి హెచ్ పి ఎస్ పోరాడుతుందని అన్నారు. అనంతరం దళితుల సమస్యల పై జిల్లా అధనపు కలక్టర్ లోకల్ బాడీస్అరుణ శ్రీ కి వినతి పత్రం అందజేశారు. సాయంత్రం నాలుగు గంటలకు సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం దీక్షలో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు పెర్క సతీష్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు జిల్లా కొడేం స్వామి, అసల రామ, శనిగారపు తిరుమల బుద్దుల రమేష్, ఎర్రల రాజయ్య, బండారి సదానందం, మాతంగి వెంకటేష్, క్రాంతి లేనిన్, శ్రీనివాస్, క్రాంతి, అరిపెల్లి మనస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ బడ్జెట్ రు 2.86లక్షల కోట్లు

## -శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి బుగ్గన



**టి మీడియా, ఫిబ్రవరి 7,అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఎన్నికల ఏడాది కావడంతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బుధవారం ప్రవేశపెట్టారు.మొత్తం రూ.2.86 లక్షల వ్యయ అంచనాలతో ఈ బడ్జెట్‌ను రూపొందించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,30,110 41 కోట్లు కాగా మూలధన వ్యయం రూ.30,530.18 కోట్లుగా ప్రతిపాదించారు.అలానే.. బడ్జెట్‌లో రెవిన్యూ లోటును రూ.24,758. 22 కోట్లుగా చూపారు. ద్రవ్య లోటును రూ. 55,817.50 కోట్లుగా చూపారు. జీఎస్డీపీలో ద్రవ్య లోటు 3.51 శాతంగా తెలిపారు. అలానే.. రెవిన్యూ లోటు 1.56 శాతంగా తేలింది. ఐదేళ్ల పాలనలో అద్భుత మైన విజయాలు సాధించ గలిగామన్నారు ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. ఏడు అంశాల ఆధారంగా బడ్జెట్‌ను రూపకల్పన చేశామన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, సుపరిపాలన, సామర్థ్య ఆంధ్ర, మన మహిళా మహారాణుల ఆంధ్ర, సంపన్నుల ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, భూభద్ర ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర అనే 7 అంశాల ఆధారంగా బడ్జెట్ రూపొందించామన్నారు.

గత ఐదేళ్లల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటుగా సాధించిన విజయాలను ప్రసంగంలో ప్రస్తావించారు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్. 2018-19 సంవత్సరంలో రాష్ట్ర వ్యవసాయ రంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు 8.3 శాతంతో 12వ స్థానంలో ఉండగా.. ఇప్పుడు రాష్ట్రం 13% వ్యవసాయ రంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో 6వ స్థానంలో ఉంది. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని రైతులం దరికీ వర్తింపచేసిన మొదటి, ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. రైతుభరోసా ద్వారా 33వేల కోట్ల ఆర్థిక సాయం రైతు లకు అందిందన్నారు మంత్రి బుగ్గన..

# ధైర్యంగా ఫిర్యాదు చేయండి

## - కరీంనగర్ షీ టీం ఇంచార్జ్ సీఐ శ్రీలత




**టీ మీడియా, ఫిబ్రవరి 7, కరీంనగర్:** మహిళలు మౌనం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలని కరీంనగర్ షీ టీం ఇంచార్జ్ సీఐ శ్రీలత సూచించారు.బుధవారం కరీంనగర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ శ్రీలత మాట్లాడుతూ షీబృందాల ఆధ్వర్యంలో కళాశాలలో, పాఠశాలలో,రద్దీ ఉండే ప్రదేశాల్లో, బస్టాండ్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని తెలిపారు.రద్దీ ఉండే ప్రదేశాల్లో షీ టీం సిబ్బంది మఫ్టీలో ఉంటారని సూచించారు. వేధింపులకు గురైన వారు వెంటనే డయల్ 100 లేదా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712670759 లో ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ విజయమని, కాలేజ్ సిబ్బంది, షీ టీం సభ్యులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# గాయత్రి విద్యానికేతన్ లో సోచ్ ఫౌండేషన్ వారి సంగీత విభావరి




**టీ మీడియా, ఫిబ్రవరి 7, పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఈ రోజు ఇంట్రాడ్ సోచ్ ఫౌండేషన్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అంధులైన కళాకారులచే సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల యొక్క గొప్పదనం గురించి పాడిన పాటలు, ఆస్కార్ అవార్డు పొందిన నాటు నాటు పాట, అలాగే బుల్లెట్ బండి పాట వింటూ విద్యార్థులంతా ఉత్సాహంగా కేరింతలు కొడుతూ చప్పట్లతో కళాకారులకి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని అవయవాలు సరిగ్గా ఉండి కూడా ఏదైనా పని చేయడానికి ధైర్యం లేక వెనకడుగు వేసే మనకన్నా, చూపు లేకపోయినా తమకున్న ఆత్మ విశ్వాసంతో వైకల్యాన్ని జయించి తమ కళను నలుగురికి ప్రదర్శిస్తున్న కళాకారులు అభినందనీయులు అని అన్నారు. అలాగే గత 28 సంవత్సరాలుగా అనాథలు, అంధుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఇట్రాడ్ సోచ్ సంస్థ కృషిని అభినందిస్తూ, వారి కోసం మనందరం తోచిన సహాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో బాంబ్..

**టీ మీడియా, ఫిబ్రవరి 7, ముంబై:** ఆర్టీసీ బస్సులో లైవ్ బాంబ్‌ను గుర్తించారు. ఈ విషయం తెలిసిన బాంబ్ స్క్వాడ్ వెంటనే ఆ బస్సు వద్దకు చేరుకున్నది. అందులో ఉన్న బాంబును నిర్వీర్యం చేసింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. గణేష్‌పేట బస్ టెర్మినల్ వద్ద రెండు రోజులుగా ఒక ఆర్టీసీ బస్సు నిలిచి ఉంది. గడ్చిరోలి నుంచి వచ్చిన ఆ బస్సులో బాంబు మాదిరి పేలుడు పదార్థాన్ని బుధవారం గుర్తించారు. దీంతో బాంబు స్క్వాడ్‌కు సమాచారం ఇచ్చారు. కాగా, బాంబ్ డిస్పోజబుల్ స్క్వాడ్ వెంటనే అక్కడకు చేరుకుంది. బస్సులో గుర్తించిన లైవ్ బాంబును సురక్షిత ప్రాంతంలో నిర్వీర్యం చేసింది. పోలీసులు ఈ విషయాన్ని నిర్ధారించారు. దీంతో పెద్ద ముప్పు తప్పిందని తెలిపారు. మరోవైపు బస్సులో గుర్తించిన బాంబును స్క్వాడ్ నిర్వీర్యం చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



# అమెరికాలో భారతీయ విద్యార్థిపై దాడి



**టీ మీడియా, ఫిబ్రవరి 7, చికాగో :** ఇటీవల అమెరికాలో నలుగురు భారత విద్యార్థులు మృతి చెందిన విషయం మరువక ముందే మరో భారతీయ విద్యార్థిపై తాజాగా దాడి జరిగింది. ముగ్గురు నిందితులు ఓ స్టూడెంట్‌పై దాడికి పాల్పడగా తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ మజాహిర్ అలీ యూఎస్‌లోని వెస్లియన్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ చదువుతున్నారు. మంగళవారం రాత్రి భోజనం చేయడానికి చికాగోలోని తను ఉండే ఇంటి నుంచి బయటకు వెళ్లారు. ఈ క్రమంలోనే ముగ్గురు వ్యక్తులు అతన్ని వెంబడించి దాడికి పాల్పడ్డారు. నిందితులు విద్యార్థిని వెంబడిస్తున్న దృశ్యాలు సీసీపుటేజీలో రికార్డైంది. ఘటన అనంతరం తీవ్ర గాయాలతో ఉన్న అలీ ఓ వీడియోను రిలీజ్ చేశారు. నాకు సహాయం చేయాలని కోరారు. తనను తీవ్రంగా కొట్టినట్టు తెలిపారు. ఈ విషయం తెలుసిన విద్యార్థి భార్య భారత విదేశాంగ మంత్రికి లేఖ రాసింది. 'చికాగోలో ఉన్న నా భర్త భద్రతపై ఆందోళన చెందుతున్నా. ఆయనకు మెరుగైన వైద్య చికిత్స అందేలా సహాయం చేయండి. నా భర్తతో కలిసి ఉండటానికి యూఎస్ వెళ్లాలనుకుంటున్నా. వీలైతే దానికి అవసరమైన ఏర్పాట్లు చేయండి' అని లేఖలో పేర్కొంది. కాగా, గత నెలలోనే శ్రేయాస్ రెడ్డి, నీల్ ఆచార్య, వివేక్ సైనీ, అకుల్ ధావన్ అనే నలుగురు భారతీయ విద్యార్థులు మరణించారు. ఈ క్రమంలోనే మరో విద్యార్థిపై దాడి జరగడం గమనార్హం.

# ముగిసిన శివరామకృష్ణ కస్టడి

**-విచారణ లో విస్తృత పోయే నిజాలు**

**-214 ఎకరాలు భూమి, 27 ఓపెన్ ప్లాట్లు గుర్తింపు**

**-బంధువులు, ఫ్రెండ్స్ పేరున రిజిస్టే2024షన్**



**టి మీడియా, ఫిబ్రవరి 7,హైదరాబాద్:** శివబాలకృష్ణ విచారణలో సంచలన విషయాలు బయటపడ్డాయి. బినామీల పేరుతో 214 ఎకరాల భూములు, 29 ఓపెన్ ప్లాట్స్, 7ఫ్లాట్స్, ఒక విల్లాను గుర్తించామన్నారు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర. జనగామ జిల్లాలో 102ఎకరాలు, నాగర్‌కర్నూల్‌లో జిల్లాలో 38, సిద్దిపేట జిల్లాలో 7, యాదాద్రి జిల్లాలో 66 ఎకరాల వ్యవసాయ భూముల గుర్తించామన్నారు. ఆస్తులన్నీ కుటుంబ సభ్యులు, బంధువులు, ఫ్రెండ్స్ పేరుతోనే రిజిస్ట్రేషన్ చేయించారన్నారు ఏసీబీ జేడీ.మొదటిరోజు కస్టడీలో శివబాలకృష్ణ సహకరించకున్నా.. తమ దగ్గర ఉన్న ఆధారాలు బయటపెట్టి ప్రశ్నించడంతో.. నోరు విప్పారు. 48 భూముల డాక్యుమెంట్స్‌లో 21 డాక్యుమెంట్స్ సోదరుడు నవీన్, నవీన్ భార్య అరుణ పేరు మీద ఉన్నట్టు గుర్తించారు ఏసీబీ అధికారులు. నార్సింగి, పుప్పాలగూడలో భారీ అపార్ట్‌మెంట్స్ కు అక్రమంగా పర్మిషన్ ఇచ్చారని శివబాలకృష్ణ నుంచి వివరాలు రాబట్టారు. బ్లాక్ లిస్ట్‌లో ఉన్న 2 రియల్ ఎస్టేట్ సంస్థల ఫైల్స్ క్లియర్ కూడా క్లియర్ చేసినట్లు గుర్తించారు ఏసీబీ అధికారులు. తమకు మేలు చేసినందుకు కొందరు బిల్డర్లు భారీగా డబ్బులు ఇవ్వగా.. మరికొందరు బినామీలకు ఫ్లాట్స్ ఇచ్చారని తేల్చారు. ఇలా హైదరాబాద్ పరిసరాల్లో వివిధ లే ఔట్స్‌లో 29 ఓపెన్ ప్లాట్స్, ఏడు ఫ్లాట్స్ గుర్తించామన్నారు ఏసీబీ జేడీ. విజయనగరం, విశాఖలోనూ 4 ప్లాట్స్ ఉన్నాయన్నారు. మొత్తం శివ బాలకృష్ణ ఆస్తులు 250 కోట్లకు పైగానే ఉంటాయన్నారు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర.

శివబాలకృష్ణ కస్టడీ సమయంలోనే హెచ్ఎండిఏ, రెరా కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన ఏసీబీ.. పలు కీలక ఫైల్స్ స్వాధీనం చేసుకుంది. %ఎవీణాా% ఆఫీస్‌లో కంప్యూటర్ ఆపరేటర్ల నుంచి జాయింట్ డైరెక్టర్ వరకు అందరినీ ప్రశ్నించారు ఏసీబీ అధికారులు. కొంతమంది మంత్రుల పేర్లు చెప్పి బాలకృష్ణ సంతకాలు పెట్టమనడంతో.. తాము సైన్ చేశామని ఏసీబీ విచారణలో ఒప్పుకున్నారు కిందిస్థాయి అధికారులు. ఇక లాకర్స్ లోనూ భారీగా బంగారం, విలువైన పత్రాలు గుర్తించామన్నారు ఏసీబీ జేడీ. రియల్ ఎస్టేట్ కంపెనీలలో పెట్టుబడులు, అధికారుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు. 2021 నుంచి 2023 వరకు హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పనిచేసిన శివబాలకృష్ణ.. శంషాబాద్, శంకర్ పల్లి, ఘట్‌కేసర్ జోన్లకు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. ఇదే సమయంలో 100కు పైగా బిల్డింగ్స్‌కు పర్మిషన్ ఇచ్చారు శివబాలకృష్ణ. దీంతో.. ఆ బిల్డింగ్స్‌కు సంబంధించిన బిల్డర్లకు నోటీసులు ఇచ్చి విచారిస్తున్నారు అధికారులు.పోలీస్ కస్టడీ ముగియడంతో.. ఉస్మానియాలో వైద్య పరీక్షలు నిర్వహించి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు నుంచి రిమాండ్‌పై జైలుకు తరలించారు. శివ బాలకృష్ణ అక్రమాస్తుల కేసులో సోదరుడు శివ నవీన్ కుమార్‌ను కూడా అరెస్ట్ చేసి జైలుకు పంపామన్నారు ఏసీబీ అధికారులు.

# వికలాంగులకు ఎలక్ట్రానిక్స్ సైకిల్స్ అందజేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే



**టీ మీడియా, ఫిబ్రవరి 7, పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ హైదరాబాద్ సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గం లోని పదిమంది వికలాంగులకు ఎలక్ట్రానిక్ సైకిల్స్ అందించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచి నిర్ణయంతో వికలాంగుల కోసం ఎలక్ట్రానిక్ సైకిల్స్ అందించడం అలాగే వికలాంగులు ఎలక్ట్రానిక్ సైకిల్స్ ద్వారా స్వేచ్ఛగా వారి పని వారు చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న వికలాంగులకు రానున్న రోజుల్లో ఎలక్ట్రానిక్ సైకిల్స్ అందించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు. అనంతరం అంగన్వాడి ఐసిడిఎస్ సౌజన్యంతో పెద్దపల్లి నియోజకవర్గంలోని ఐదుగురిని మినీ అంగన్వాడి టీచర్స్ నుండి మెయిన్ అంగన్వాడి టీచర్లుగా పదోన్నతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రౌఫ్ ఖాన్ , సిడిపిఓ కవిత , ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత, జడ్పీటీసీ, కౌన్సిలర్స్, మాజీ ఎంపీపీ మరియు మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు..

**-అక్కే అమ్మై సాకుతున్న వేళ**



**-ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు**

**టీ మీడియా, ఫిబ్రవరి 7,బేస్తవారిపేట:** ముక్కు పచ్చరాలని వయసులో ఆ బాలిక కుటుంబ భారాన్ని మోస్తూ తన చెల్లెలు, తమ్ముడికి అమ్మానాన్న అయింది. ఊహ తెలిసేలోపే తన తల్లిదండ్రులను కోల్పోయిన ఆ పసివాళ్లు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. చేసేదేమీ లేక ఆ బాలిక కూలీనాలి చేసుకుంటూ తన చెల్లెలు, తమ్ముడిని పోషించుకుంటూ సంరక్షించుకుంటూ వస్తుంది. తనకు చదువుకోవాలని ఉన్నా, చేసేదేమీ లేక తన తమ్ముడి, చెల్లెలు చదువుల కోసం తన భవిష్యత్తును పణంగా పెట్టింది.ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని బేస్తవారిపేట మండలం జగ్గంభోట్ల క్రిష్ణాపురం గ్రామంలో తల్లీ, తండ్రి మరణించడంతో ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. ముందు తల్లి, ఆ తరువాత తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు దిక్కులేని వారయ్యారు. నా అనే వాళ్ళు ఎవరూ లేకపోవడంతో ఆ ముగ్గురి పిల్లలలో పెద్దదైన 13 ఏళ్ళ బాలిక భావన తన తమ్ముడు యశ్వంత్ (11), చెల్లెలు కీర్తన(9)కు అన్ని తానై వారి బాధ్యతలు తన భుజాన వేసుకొని కుటుంబ భారాన్ని మోస్తూ జీవనం సాగిస్తుంది. భావన పొలంలో కూలి పనులు చేస్తూ కూలి పనులకు వెళ్తే వచ్చిన డబ్బులతో తన తమ్ముడు, చెల్లెలును పోషించుకుంటూ చదివిస్తుంది. తనకు చదువుకోవాలని ఉన్నా ఆర్థికంగా భారం కావడంతో తన చదువును చెల్లెలు, తమ్ముడి తన చదువు కోసం త్యాగం చేసింది. తల్లిదండ్రులు శ్రీను, ఉమా ఇటీవల ఒకరి తరువాత ఒకరు అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు.అమ్మ ఉమ సంవత్సర క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, నాలుగు నెలల క్రితం నాన్న శ్రీను కూడా అనారోగ్యంతో చనిపోయాడు.పెద్ద కుమార్తె అయిన భావన తన తల్లిదండ్రులు దూరమైనా, అన్నీ తానై తన తమ్ముడ్ని, చెల్లెల్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తుంది. తన తోటి పిల్లలతో ఆటపాటలతో చదువుకుంటూ ఉల్లాసంగా ఉండవలసిన భావన ప్రతిరోజు పొలంలో కూలి పనులకు వెళ్తూ వచ్చిన నగదుతో తన తోబుట్టువుల పోషణ చూసుకుంటూ కుటుంబ భారాన్ని మోస్తుంది. కనీసం ఉండేందుకు నిలువ నీడ లేదని, తన తండ్రి హయాంలో ఉన్న చిన్న ఇల్లు కూడా పడిపోవడంతో అద్దె ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నట్లుగా భావన తన దీనగాథ చెప్పుకుంటూ ఆవేదన వ్యక్తం చేస్తోంది.

# తక్షణమే కులగణన ప్రక్రియను ప్రారంభించాలి

**- ఎమ్మెల్సీ కవిత**



**టీ మీడియా, ఫిబ్రవరి 7, వికారాబాద్:** ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కులగణన చేపట్టే ప్రక్రియను మొదలు పెట్టాలని భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇప్పుడు ప్రక్రియ మొదలుపెడితేనే ఆరు నెలల్లో కులగణనను పూర్తి చేయగలరని అన్నారు. కులగణను పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను 42 శాతానికి పెంచితే స్థానిక సంస్థల్లో దాదాపు 24 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అవుతారని కాంగ్రెస్ పార్టీయే చెప్పిందని గుర్తు చేశారు. బీసీ హక్కుల సాధన కోసం బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బ్రిటిషర్స్ హయాంలో 1931లో చివరి సారి కులగణన జరిగిందని, అప్పుడు 4300 పైగా బీసీ కులాలు ఉన్నాయని తేలిందన్నారు. కానీ ఇప్పటి ప్రభుత్వాలు మాత్రం దేశంలో కేవలం దాదాపు 2400 బీసీ కులాలు ఉన్నాయని అంటున్నాయని, బీసీ కులాల సంఖ్యపైనే స్పష్టత లేక అయోమయ పరిస్థితుల నేపథ్యంలో కులగణన చాలా అవసరమని నొక్కి చెప్పారు.






# రాష్ట్రంలో బిజెపితో అంటకాగుతున్న బిజెడి

## - కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

**టీ మీడియా, ఫిబ్రవరి 7, భువనేశ్వర్ :** రాష్ట్రంలో బిజుజనతాదళ్ (బిజెడి) బిజెపితో అంటకాగుతోందని, ప్రజలను పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. నవీన్ పట్నాయక్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రాష్ట్రం నుండి 30 లక్షల మంది ప్రజలు జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు కూలీలుగా వలస వెళ్లారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర బుధవారం ఒడిశాలోని స్టీల్ సిటీ రూర్కెలాకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి కొద్దిసేపు మాట్లాడారు. ఒడిశాలో నవీన్ పట్నాయక్, ప్రధాని మోడీల భాగస్వామ్యంలో ప్రభుత్వం నడుస్తోందని, గత కొన్నేళ్లుగా వారిద్దరూ చేతులు కలిపి సమిష్టిగా రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు సక్రమంగా పనిచేయకపోవడంతో నిరుద్యోగం తీవ్రమైందని అన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ వారిని వ్యతిరేకిస్తోందని అన్నారు. దీంతో రాష్ట్రం నుండి సుమారు 30 లక్షల మంది ఇతర రాష్ట్రాలకు కూలీలుగా వలసవెళ్లాల్సి వచ్చిందని ధ్వజమెత్తారు. 30 లక్షల మంది వలస వెళ్లగా, ఇతర రాష్ట్రాల నుండి 30 మంది కోటీశ్వరులు ఒడిశాలో సంపదను దోచుకునేందుకు వచ్చారని అన్నారు. ఒడిశా జనాభాలో అత్యధిక శాతం మంది ఆదివాసీలేనని, వారితో పాటు దళితుల పట్ల కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు.%జ%విద్వేషం నిండిన రాష్ట్రంలో ప్రేమను అందించేందుకు తాను రాష్ట్రానికి వచ్చానని అన్నారు. తాను 6,8 గంటల పాటు ప్రజల మన్‌కీ బాత్ వినేందుకు ఇక్కడికి వచ్చానని, కేవలం 15 నిమిషాలు మాత్రమే మాట్లాడతానని అన్నారు.

# అందరికి సహకారంతో ఆర్టీసీని ఉన్నతంగా తీర్చిదిద్దుతాం


## - మంత్రి పొన్నం



**టీ మీడియా, ఫిబ్రవరి 7, హైదరాబాద్ :** ఆర్టీసీ ప్రజల సంస్థ అని, అందులో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద 800 మందికి పైగా నియామక పత్రాలు అందజేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్‌లో టీఎస్ ఆర్టీసీ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం, ఆర్టీసీ ఎండీ వీ.సీ. సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఇది నిరంతర ప్రక్రియ అని, అందులో భాగంగా నేడు కొంతమంది కానిస్టేల్స్‌కి నియామక పత్రాలు అందజేశామన్నారు. ఆర్టీసీ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దుతామన్నారు. మహాలక్ష్మి కార్యక్రమం ద్వారా మహిళకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, ఇప్పటి వరకు 14 న్నర కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి తెలిపారు. ఆర్టీసీ మనందరిదని, దానిని కాపాడుకోవాలని సూచించారు. ఆర్టీసీని ముందుకు తీసుకుపోవడంలో అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు.

# శబరిమల రైల్వే ప్రాజెక్టు కోసం రెండు మార్గాలు పరిశీలిస్తున్నాం

## - కేంద్ర మంత్రి వైష్ణవ్



**టీ మీడియా, ఫిబ్రవరి 7, న్యూఢిల్లీ:** కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కు చెందిన కొన్ని అంశాలను బ ు ద ్ వా ర ం లోక్‌సభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఎన్నో ఏళ్ల నుంచి ఆ ప్రాజెక్టు గురించి స్టడీ చేస్తున్నా ఎటువంటి ప్రగతి సాధించలేకపోయామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందడంలేదన్నారు. అయితే శబరిమలకు రైల్వే ట్రాక్ విషయంలో రెండు ప్రత్యామ్నాయ మార్గాల గురించి ఆలోచిస్తున్నామని మంత్రి తెలిపారు. శబరిమల ఆలయానికి వెళ్లే భక్తుల కోసం ఈ రైలు మార్గాన్ని వేయాలని చాన్నాళ్లుగా డిమాండ్ ఉంది. భూసేకరణ, నిధుల కేటాయింపుల్లో రాష్ట్ర సర్కారు సహకరించడం లేదని మంత్రి తెలిపారు. శబరిమల వరకు రెండు మార్గాల గురించి స్టడీ చేస్తున్నామని, ఒక రూట్లో పంబ వద్దకు వెళ్లే రూటు గురించి ఆలోచిస్తున్నామన్నారు. మరో రూట్లో ఆలయానికి 25 కిలోమీటర్ల దూరం వరకు రైలు వెళ్లే మార్గాన్ని స్టడీ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. రెండు మార్గాల గురించి సంపూర్ణంగా అధ్యయనం చేసిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని వైష్ణవ్ చెప్పారు. చెంగన్నూరు నుంచి పంబ వరకు కొత్త రైల్వే రూటును వేసేందుకు ప్లాన్ చేశారన్నారు. అయితే దీనికి సంబంధించిన డీపీఆర్ సిద్ధం అవుతోందన్నారు. అయితే ఏ మార్గాన్ని ఎంచుకోవాలన్న అంశాన్ని ఫిక్స్ చేసిన తర్వాత శబరి రైల్వే ప్రాజెక్టు పనులు ప్రారంభం అవుతాయని మంత్రి తెలిపారు.

# బీజేపీకి బాబూమోహన్ రాజీనామా




**టీ మీడియా, ఫిబ్రవరి 7, హైదరాబాద్ :** సినీ నటుడు, మాజీ మంత్రి బాబూమోహన్ బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. పార్టీలోని తాజా పరిస్థితులతో అసంతృప్తికి గురైన ఆయన పార్టీ నుంచి తప్పుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు మీడియాకు వెల్లడించారు. బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్‌రెడ్డిపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గత కొంతకాలంగా పార్టీలో ఇమడలేకపోయిన పరిస్థితుల్లో పూర్తిగా ఆ పార్టీకి గుడ్ బై చెప్పే నిర్ణయాన్ని తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగానే తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన ఆ తర్వాత టికెట్ రావడంతో చల్లబడ్డారు. తాజా రాజకీయ పరిణామాల్లో ఆయన పార్టీ నుంచి పూర్తిగా తప్పుకోడానికి నిర్ణయం తీసుకోవడం గమనార్హం.